16-08-2023 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

"మధురమైన పిల్లలూ - దూరదృష్టి కలవారిగా మరియు విశాలబుద్ధి కలవారిగా అవ్వండి, శివబాబా కార్యములో ఎప్పుడూ డిస్టర్బ్ చేయకండి, డిస్టర్బ్ చేసేవారికి ఉన్నత పదవి లభించదు"

ప్రశ్న:- ఈ ప్రపంచములోని మనుష్యులకు ఏ ఆలోచనలు ఉంటాయి, అవి సత్యయుగీ దేవతలకు ఎప్పుడూ రావు?

జవాబు:- ఇక్కడ మనుష్యులు - మేము సంపాదిస్తే మా పుత్రులు మరియు మనుమలు తింటారని భావిస్తారు కానీ ఈ ఆలోచన దేవతలకు ఉండదు ఎందుకంటే వారి పుత్రులు మరియు మనుమలు అందరూ ఇక్కడి నుండే వారసత్వాన్ని తీసుకుని వెళ్తారు. వారు - మాది అవినాశీ రాజ్యము అని భావిస్తారు. ఇక్కడే ప్రతి ఒక్కరూ తమ-తమ పురుషార్థాన్ని చేస్తున్నారు.

పాట:- మాతా ఓ మాతా...

ఓం శాంతి. పిల్లలు మాతల మహిమను విన్నారు. ఏ-ఏ మాతల మహిమ జరుగుతుంది అనేది పిల్లలు తెలుసుకున్నారు. మాతలకు ఇంతగా మహిమ చేస్తారు, అంటే తప్పకుండా వారు ఒకప్పుడు ఉండి వెళ్ళారు. ఇప్పుడైతే వారు లేరు. జగదాంబ ఎవరైతే ఒకప్పుడు ఉండి వెళ్ళారో, వారికి భక్తి మార్గములో మహిమ జరుగుతుంది. ఇప్పుడు వారేమి చేసి వెళ్ళారు - ఇది ఇంతకుముందు మీకు కూడా తెలియదు. జగదాంబ మందిరాలకు వెళ్తారు, వెళ్ళి వారిని ఏదో ఒకటి కోరుకుంటారు. కొందరికి పిల్లలు కావాలని కోరిక ఉంటుంది, కొందరు ఆశీర్వాదాలను అడుగుతారు. ఇప్పుడు జడ చిత్రాలైతే ఏమీ చేయలేవు, అర్థం చేసుకోలేవు కూడా, కానీ ఇది భక్తి. వారు ఒకప్పుడు ఉండి వెళ్ళారని మీకు తెలుసు. జగదాంబకు మహిమ ఉంది. వారు ఒక్కరే కాదు, మీరందరూ బ్రాహ్మణ కులం యొక్క పాలన చేస్తారు, తర్వాత దైవీ కులం యొక్క పాలన చేస్తారు. మీరు ఈ సమయంలో మొత్తం జగత్తుకు పాలన చేస్తున్నట్లు, కానీ ఇది ఎవరికీ తెలియదు. చండికా దేవికి కూడా మేళా జరుగుతుంది. చండిక అన్న పేరు ఎంత ఛీ-ఛీగా ఉందో చూడండి! బాబా అంటారు, ఎవరైతే ఆశ్చర్యం కలిగేలా పారిపోయి వదిలి వెళ్ళిపోతారో, వారు వెళ్ళి చండాలుని జన్మను పొందుతారు. ఇంట్లో చంచలత్వం చేస్తే, వారిని - నీవు చండికవి, చండాలునివి అని అంటారు కదా. తప్పకుండా మీరు చూస్తారు - శివబాబాకు చెందినవారిగా అవుతారు, అయినా కూడా చాలా చంచలత్వము చేస్తారు, చంచలత్వము అనగా ఆజ్ఞను ఉల్లంఘిస్తారు, శివబాబా సేవలో డిస్టర్బ్ చేస్తే చివరికి తప్పకుండా వెళ్ళిపోతారు. ఎవరైనా బ్రహ్మాకుమారీ సెంటర్లో ఉంటూ, ఏదైనా చంచలత్వం చేస్తే, ఎవరికీ అర్థం చేయించలేకపోతే లేక క్రోధం చేస్తూ ఉంటే, అందరూ - ఈమెలోనైతే చాలా క్రోధము ఉంది! అని అంటారు. ఇప్పుడు చండిక అనేవారు ఒక్కరే ఉండరు, ఎంతోమంది ఉంటారు. దేవీల మహిమ కూడా ఉంది, అలాగే ఎవరైతే ఈ విధముగా చండిక మొదలైనవారిగా అవుతారో వారి గాయనము కూడా ఉంది. ఎంతైనా ఈశ్వరునికి చెందినవారిగా అయ్యారు కదా. ఎవరైనా వెళ్ళిపోయినా కానీ స్వర్గములోకి అయితే వస్తారు కదా. యజమానులుగా అయితే అవుతారు కదా. యజమానులుగా రాజు-రాణియే అయినా కానీ, ప్రజలు కూడా మేము యజమానులము అని అంటారు. మా భారత్ మహాన్ అని మనుష్యులు అంటారు కదా. ఈ రోజుల్లోనైతే పాటలో కూడా పాడుతూ ఉంటారు - భారత్ చాలా బాగా ఉండేది అని.

ఇప్పుడు మీరు అనంతమైన తండ్రికి పిల్లలుగా అయ్యారు. గోపీ వల్లభుని గోప-గోపికలు మహిమ చేయబడ్డారు. వల్లభుడు అని తండ్రిని అంటారు. ఒక్క గోపీ వల్లభుని యొక్క అనేక గోప-గోపికలు అని అంటూ ఉంటారు కూడా. సత్యయుగములోనైతే గోపికలు మొదలైనవారి విషయమే ఉండదు. ఇప్పుడు పిల్లలైన మీరు విశాలమైన, దూరదృష్టితో కూడిన బుద్ధి కలవారిగా అయ్యారు. బుద్ధి తాళము తెరుచుకుంది. ఈ జన్మ యొక్క జీవిత గాథ గురించి మీకు బాగా తెలుసు. ప్రతి ఒక్కరికీ నషా అయితే ఉంటుంది కదా. ఇప్పుడు బిర్లా ఉన్నారు, వారికి వారి ధనము యొక్క నషా ఉంటుంది. నేను అందరికన్నా షావుకారును అని భావిస్తారు. కానీ మీకు తెలుసు - ఎవరైతే ఈ రోజు షావుకారులుగా ఉన్నారో, వారు తర్వాత పేదవారిగా అయిపోతారు. మీ బుద్ధికి మరియు ఇతర మనుష్యుల బుద్ధికి రాత్రికి, పగలుకు ఉన్నంత తేడా ఉంది. నేను ఫలానాను, నేను ఇటువంటివాడిని అంటూ ఒక్కొక్కరికి ఒక్కొక్క రకమైన నషా ఉంటుంది. వీరికి (బ్రహ్మాకు) కూడా నషా ఉండేది కదా - నేను గొప్ప రత్నాల వ్యాపారిని అని. ఇప్పుడు ఆ నషాలన్నీ గవ్వతుల్యమైనవి అని అర్థం చేసుకుంటారు. పిల్లలైన మీకు ఎంత నషా ఎక్కి ఉంది! వారేమో - మేము సంపాదిస్తాము,

తర్వాత మా పుత్రులు, మనుమలు తింటారు అని భావిస్తారు. ఇక్కడైతే అటువంటి విషయమేదీ లేదు. మీకు తెలుసు, మనము అనంతమైన తండ్రిని తెలుసుకుని వారి నుండి వారసత్వాన్ని పొందుతున్నాము. దాని ప్రారబ్ధముగా మనమే జన్మజన్మలు పదవిని పొందుతాము. పుత్రులు-మనుమలు అందరూ ఇక్కడ పురుషార్థము చేస్తున్నారు. 'మా మనుమలు తింటారు' - ఈ ఆలోచన అక్కడ ఉండదు. అక్కడ ఇది అవినాశీ రాజ్యమని భావిస్తారు. ఇక్కడి రాజులు - పుత్రులు, మనుమలు తింటారు అని భావిస్తారు. మీరు ఇప్పుడు తండ్రి నుండి ఎంతటి వారసత్వాన్ని తీసుకుంటారంటే, ఎటువంటి కర్మలను చేస్తారంటే, 21 జన్మలు దాని ఫలము లభిస్తూ ఉంటుంది. పుత్రులు-మనుమల ఆలోచన ఉండదు. వారంతా కూడా ఇక్కడే వారసత్వాన్ని పొందుతారు. మీకు ఎంతటి జ్ఞానము ఉంది, మనుష్యులకైతే ఏమీ తెలియదు. గాడ్ ఫాదర్, ఎవరినైతే ఇంతగా స్మృతి చేస్తారో, తప్పకుండా వారి నుండి అంతటి భారీ సుఖము లభిస్తూ ఉండవచ్చు. ఓ పరమపిత పరమాత్మా, దయ చూపించండి - అని పాడుతారు కదా. వారిని పరమ ఆత్మ అని అంటారు, వారు సుప్రీమ్. వారు జనన-మరణ రహితుడు, అందుకే వారిని పరమ ఆత్మ అనగా పరమాత్మ అని అంటారు. ఆత్మలందరి రూపము ఒకే విధముగా ఉంటుంది. ఎటువంటి పురుషార్థము చేస్తారో, అటువంటి పదవిని పొందుతారు. వీరి ఆత్మ బాగా చదువుతుంది కావున నారాయణునిగా అవుతుంది. ఎవరైనా ఫెయిల్ అయితే రామునిగా అవుతారు. ఆత్మయే ఆ విధముగా అవుతుంది కదా. నేను పరమపిత పరమాత్మని ద్వారా రాజయోగాన్ని నేర్చుకుంటున్నాను అని మీ ఆత్మ భావిస్తుంది. ఆత్మ మళ్ళీ వచ్చి కొత్త శరీరాన్ని ధరించి పాత్రను అభినయిస్తుంది, నరుని నుండి నారాయణునిగా అవుతుంది. ఇది పిల్లలైన మీ బుద్ధిలో నంబరువారు పురుషార్థానుసారముగా ఉంది. తర్వాత ఈ జ్ఞానము కనుమరుగైపోతుంది. అక్కడ పతితులు ఎవ్వరూ ఉండరు. ఇక జ్ఞానాన్ని ఎవరికి ఇస్తారు? పతిత-పావనుడిని ఇక్కడ స్మృతి చేస్తారు. అచ్చా, ఒకవేళ గంగ పతిత-పావని అయినా కానీ, రాజయోగాన్ని అయితే నేర్పించలేదు, తండ్రి అయితే రాజయోగాన్ని నేర్పిస్తారు కదా. ఈ డ్రామా రహస్యమంతా ఆది నుండి అంతిమం వరకూ పిల్లలైన మీ బుద్ధిలో ఉంది.

మీరందరూ చదువుకోవడం ఒకే క్లాస్ లో చదువుకుంటారు, కానీ నంబరువారుగా ఉన్నారు. ప్రారంభములో 300 మంది భట్టీ ఉండేది. గోశాలలో వేలాది సంఖ్యలో గోవులు ఉన్నట్లయితే వాటిని ఎవరూ సంభాళించలేరు కూడా. భట్టీ కూడా కొందరిదే తయారవ్వవలసి ఉంది. వారిలో కూడా కొందరు నడుస్తున్నారు, కొందరు వెళ్ళిపోయారు. చాలామంది పిల్లలు - మేము మొదటి నుండి ఉంటే బాగుండేది అని భావిస్తారు కానీ అలా కూడా కాదు. పాత-పాతవారు ఎంతమంది పారిపోయారు! 25-30 సంవత్సరాల వారు కూడా - వారు అనంతమైన తండ్రి అని, వారి నుండి వారసత్వాన్ని పొందుతామని అంతగా గుర్తుంచుకోరు. బాబా స్వర్గాధిపతులుగా తయారుచేస్తారు, ఇది క్షణము యొక్క విషయము. తండ్రి అంటారు, మీరు నావారిగా అవ్వడం ద్వారా స్వర్గాధిపతులుగా అవుతారు. జీవన్ముక్తినైతే రాజు-రాణులు కూడా పొందుతారు, ప్రజలు కూడా పొందుతారు. క్షణములో జీవన్ముక్తి అని అంటూ ఉంటారు. పిల్లల్లో ఎవరైతే పూర్తిగా చదవరో, వారు ఏమి చేస్తూ ఉండవచ్చు? చంచలత్వము చేస్తారు. కొందరు పిల్లలు చాలా ఆజ్ఞాకారులుగా ఉంటారు. తండ్రి కన్నా మంచి పదవిని పొందుతారు. తండ్రి 100-200 సంపాదించేవానిగా ఉంటే కొడుకు లక్షాధికారి అయిపోతాడు. అలౌకిక సంబంధములో కూడా అదే విధముగా ఉంటుంది. ఏడు రోజుల బిడ్డ 25 సంవత్సరాల వారికన్నా వేగంగా ముందుకు వెళ్ళిపోతారు. నంబరువారుగా అయితే ఉంటారు కదా.

వాస్తవానికి మీరందరూ ప్రేయసులు, ఒక్క ప్రియుడిని స్మృతి చేస్తారు. తండ్రి వచ్చి మనకు సుఖధామము యొక్క వారసత్వాన్ని ఇస్తారని మీకు తెలుసు. లౌకిక పతి ఉంటారు, అయినా కానీ ఆ పతులకే పతి అయినవారిని స్మృతి చేస్తారు. పారలౌకిక ప్రియుడు అమృతాన్ని తాగిస్తారు, అందుకే వారిని స్మృతి చేయడం జరుగుతుంది, తర్వాత మీరు స్వర్గానికి అధిపతులుగా అవుతారు, అప్పుడు అక్కడ ఇక ఎవరినీ స్మృతి చేయరు. ఇప్పటి పురుషార్థము ద్వారా మీరు 21 జన్మలు ప్రారబ్ధాన్ని పొందుతారు. మీ బుద్ధి ఎంతగా తెరుచుకుంది! అది కూడా నంబరువారుగా. కావున రాజ్యాధికారాన్ని కూడా నంబరువారుగా తీసుకుంటారు. మీకు మొత్తమంతా అర్థం చేయించాను. ఇక్కడ చదువును బాగా చదువుకోవడం ద్వారా మీరు పదవిని కూడా అంతే ఉన్నతముగా పొందుతారు. లేదంటే చదువుకోనివారు చదువుకున్నవారి ముందు తల వంచుతారు. ఇందులో పురుషార్థము చాలా బాగా చేయాలి. ఇప్పుడు పురుషార్థము కొరకు సమయం బాగుంది. ఎప్పటివరకైతే జీవించాలో అప్పటివరకూ జ్ఞానామృతాన్ని తాగాలి మరియు చదువుకుంటూ ఉండాలి అని మీకు తెలుసు. అంటు కడుతూ ఉంటారు. ఎవరైనా వెంటనే అర్థం చేసుకుంటే ఇలా భావించడం జరుగుతుంది - వీరి పదవి బాగున్నట్లుంది, బాగా సమీపముగా ఉన్న పుష్పము వలె ఉన్నారు, తనువు, మనస్సు, ధనము అన్నింటినీ అర్పించి కూర్చున్నారు, సేవలో బాగా నిమగ్నమయ్యారు అని. తమ సమయాన్ని సేవలో ఎంతగా వినియోగిస్తే అంత లాభము అని భావిస్తారు. ఏ విధముగా బాబా జ్ఞాన నేత్రహీనులైన అంధులైన

మనకు చేతికర్రగా అయ్యారో, అలాగే మనము కూడా తయారవ్వాలి. మీరు ఒకరికొకరు చేతికర్రగా అవుతూ ఉంటారు. అంధులుగా తయారుచేసింది రావణుడు. ఈ సమయంలో మొత్తం ప్రపంచమంతా లంక వలె ఉందని, అందరూ శోకవాటికలో ఉన్నారని మీకు అర్థం చేయించడం జరుగుతుంది. అశోకా హోటల్ అన్న పేరును పెట్టారు, అక్కడ ఎంతో మనోరంజనం చేసుకుంటారు.

బాబా వచ్చి ఉన్నారని ఇప్పుడు మీకు తెలుసు. మహాభారత యుద్ధము ఎదురుగా నిలబడి ఉంది. ఎప్పుడైతే ఇంటి గేట్లు తెరుచుకోబోతాయో, అప్పుడు యుద్ధం జరుగుతుంది. ఇది ద్వాపరము యొక్క విషయము కాదు. ఇప్పుడు ఘోర అంధకారము ఉంది కదా. బ్రాహ్మణుల రాత్రి ఇప్పుడు పూర్తయ్యింది, బాబా వచ్చి ఉన్నారు. ఈ విషయాలు పిల్లలైన మీకే తెలుసు. స్కూల్లో చదువుకుంటారు, కొందరు చాలా మంచి మార్కులు తీసుకుంటారు, కొందరు ఫెయిల్ అవుతారు. ఫెయిల్ అయినదానికి గుర్తు ఏమిటంటే చంద్రవంశములోకి వెళ్ళిపోతారు. రాముడికి క్షత్రియత్వపు గుర్తును చూపించారు. దాని అర్థము తెలుసుకోరు. లవకుశుల గురించి ఏమేమి విషయాలు కూర్చుని వినిపిస్తారో చూడండి. ఎన్ని అసత్యమైన దోషాలను మోపుతూ ఉంటారు. రాముని రాజ్యములో ప్రజలు కూడా షావుకారులే మరియు ఆ నగరములో అందరూ దాతలే కాబట్టి ధర్మానికి సదా ఉపకారము జరుగుతుంది అని పాడుతారు. మరి అలాంటప్పుడు ఈ విషయాలన్నీ ఎక్కడి నుండి వచ్చాయి? ఈ విషయాలన్నీ అర్థం చేసుకోవలసినవి. ఈ జ్ఞానము నంబరువారుగా మన బుద్ధిలో ఉందని మీకు తెలుసు. విద్యార్థులు చాలా తీవ్రమైన పురుషార్థము చేయాలి. మనం గాడ్ ఫాదర్ కు విద్యార్థులము. టీచర్ ను ఎవరు స్మృతి చేయరు! మనము పతిత-పావనుడైన గాడ్ ఫాదర్ కు విద్యార్థులము, ఇందులో తండ్రి, శిక్షకుడు, సద్గురువు ముగ్గురూ వస్తారు. మీరందరూ సీతలే కదా. రావణుడి శోకవాటికలో పడి ఉన్నారు. నిరాకారుడైన గాడ్ ఫాదర్ జ్ఞానసాగరుడు, నాలెడ్జ్ ఫుల్. శ్రీకృష్ణుడిని లేక లక్ష్మీ-నారాయణులను ఈ విధంగా అనరు. వారి మహిమ వేరు. ఆ విధంగా తయారుచేసేవారి మహిమ అపారమైనదని పాటలో కూడా పాడుతారు. మీరు అంటారు - బాబా, మేము మీ నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకుంటాము, మీరు ఎంత మధురమైనవారు, ఎంత ప్రియమైనవారు! లక్ష్మీ-నారాయణులు ఎంత మధురమైనవారు, ఎంత ప్రియమైనవారు! లక్ష్మీ-నారాయణుల చిత్రాన్ని చూడండి, సదా చిరునవ్వుతో ఉన్నట్లుగా చూపిస్తారు. దేవతలు ఈ భారత్ లోనే ఉండేవారని మీకు తెలుసు. ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? మీరు అందరికీ ఈ విధంగా తెలియజేయవచ్చు - ఇది మీ అంతిమ జన్మ, ఇప్పుడు మళ్ళీ శ్రీకృష్ణునిగా అవ్వాలి, ఇప్పుడు కృష్ణపురి స్థాపన అవుతోంది, శ్రీకృష్ణుని ఆత్మ కూడా రాజయోగాన్ని నేర్చుకుంటుంది, మీరు కూడా కృష్ణపురిలోకి వెళ్ళాలనుకుంటే రాజయోగాన్ని నేర్చుకోండి. లక్ష్మీ-నారాయణుల పేరు తీసుకుంటే మనుష్యులు తికమకపడతారు. శ్రీకృష్ణుడిని ఊయలలో ఊపుతారు. పూజ లక్ష్మీ-నారాయణులకు చేస్తారు. వారి బాల్య చరిత్ర గురించి ఏమీ లేదు. రాధే-కృష్ణులు తర్వాత ఏమయ్యారు, ఏమి జరిగింది - ఏమీ తెలియదు. రాధే-కృష్ణులు పరస్పరం సోదరీ-సోదరులేమీ కారు. ఇప్పుడు రాధే-కృష్ణుల రాజ్యమైతే లేదు. ద్వాపరములో కూడా వారి రాజ్యము గురించి ఏమైనా తెలుసా. కావున ఈ విషయాలన్నింటినీ అర్థం చేసుకునేందుకు చాలా మంచి బుద్ధి కావాలి. లిటరేచర్ తయారుచేయడంలో కూడా శ్రమించవలసి ఉంటుంది. విష్ణువుకు అలంకారాలను చూపిస్తారు కానీ వాస్తవానికి విష్ణువుకు ఈ అలంకారాలేమీ ఉండవు. విష్ణువుకు లేక లక్ష్మీ-నారాయణులకు శంఖము ఉంటుందా. మరి మనం ఏమి వ్రాయాలి? మనుష్యులు ఏమీ అర్థం చేసుకోలేరు. శంఖము మీ వద్దనే ఉంది. కావున అలంకారాలను తప్పకుండా బ్రాహ్మణులకే ఇవ్వవలసి ఉంటుంది. మరి ఈ బ్రాహ్మణులు ఎక్కడి నుండి వచ్చారు? అని అంటారు. అర్థం చేసుకోలేరు. బ్రాహ్మణులైన మేము స్వదర్శన చక్రధారులము అని మీరు అర్థం చేయించవచ్చు. ఈ విషయాలన్నింటినీ అర్థం చేయించడానికి చాలా విశాలమైన బుద్ధి కావాలి. ప్రజలలోకి వెళ్ళే మందబుద్ధి కలవారు అర్థం చేసుకోలేరు. అర్థం చేయించడానికి ఎంతో కష్టమనిపిస్తుంది. చాలాకాలం తర్వాత కలిసిన, స్వదర్శన చక్రధారీ, బ్రహ్మ ముఖవంశావళి పిల్లలూ అని బాబా వ్రాస్తారు కూడా. కానీ మీ వద్ద అలంకారాలు ఎక్కడ ఉన్నాయి. చిత్రాలలో దేవీలకు మూడవ నేత్రాన్ని చూపించారు, కానీ వారికైతే మూడవ నేత్రము లేదు. ఇప్పుడు మీ మూడవ నేత్రము తెరుచుకుంది. శక్తులైన మీకు మహిమ ఉంది. జగదాంబ ఉన్నారు కావున పిల్లలు కూడా వారితో పాటు ఉంటారు. మెజారిటీ మాతలది. మాతలనే పైకి ఎత్తుతారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మీ సమయాన్ని సేవలో సఫలం చేసుకోవాలి. తనువు, మనస్సు, ధనము అన్నింటినీ అర్పణ చేసి ఎప్పటివరకైతే జీవించి ఉండాలో, అప్పటివరకూ చదువును చదువుతూ ఉండాలి.

2. పరస్పరం ఒకరికొకరు జ్ఞానము ద్వారా పాలన చేయాలి. తండ్రి ఆజ్ఞను ఉల్లంఘించే కర్మలేవీ చేయకండి.

వరదానము:- అవినాశీ అతీంద్రియ సుఖములో ఉంటూ అందరికీ సుఖాన్ని ఇచ్చే మరియు సుఖాన్ని తీసుకునే మాస్టర్ సుఖదాత భవ

అతీంద్రియ సుఖము అనగా ఆత్మిక సుఖము అవినాశీ అయినది. ఇంద్రియాలు స్వయమే వినాశీ కావున వాటి ద్వారా ప్రాప్తించే సుఖము కూడా వినాశీగానే ఉంటుంది, అందుకే సదా అతీంద్రియ సుఖములో ఉన్నట్లయితే దుఃఖపు నామ-రూపాలు కూడా రాలేవు. ఒకవేళ ఇతరులెవరైనా మీకు దుఃఖము ఇచ్చినట్లయితే మీరు అది తీసుకోకండి. మీ స్లోగన్ ఏమిటంటే - సుఖాన్ని ఇవ్వండి, సుఖాన్ని తీసుకోండి, దుఃఖాన్ని ఇవ్వకండి, దుఃఖాన్ని తీసుకోకండి. ఒకవేళ ఎవరైనా దుఃఖాన్ని ఇస్తే దానిని పరివర్తన చేసి మీరు సుఖాన్ని ఇవ్వండి, వారిని కూడా సుఖవంతులుగా చేయండి, అప్పుడు మాస్టర్ సుఖదాత అని అంటారు.

స్లోగన్:- ఎక్కువగా మాట్లాడుతూ శక్తిని పోగొట్టుకునేందుకు బదులుగా అంతర్ముఖతా రసము యొక్క అనుభవజ్ఞులుగా అవ్వండి.